ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య

ANDHRA RASTRA PRARAMBHA VIDYA

విద్యావిషయిక మాసపత్రిక

సంపుటము 41] [సంచిక 8

15 నవంబరు 1952



సంపాదకులు:

శ్రీయుత మహావాది వేంకటరత్నముగారు బి.ఏ.

వ్యవస్థాపకులు:


శ్రీయుత ఈదర వెంకయ్యగారు.

విషయసూచిక

ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య

విద్యావిషయిక మాసపత్రిక

సంపుటము 41] ఏలూరు, నవంబరు 15 [సంచిక 8



వివరణము :

మాహాత్మ్యమును వీడవలెను. మన మన మెన్నఁడును విశాలదృష్టియుండవలెను. మానవులు సమచిత్తులమై యుండవలెను. వేత్తలు భక్తులు అతి శాంతముగను, సాహసస్వభావులై యుందురు. ఈ శాంతమే జీవితముయొక్క చిహ్నము. బాహ్య విషయముల కతీతుఁడై ఆత్మావలోకన మొనర్పఁజాలనివాఁడు ఇతరులకేమి చెప్పఁగలఁడు ?

సంకీర్తనము :

హే సర్వజ్ఞమూర్తీ ! నా మనశ్చాంచల్యమును నాశన మొనర్పుము.
ఎన్నఁడును నిన్ను నేను మఱవకుందును గాక !
నీ యమృత సందేశము నా నాళము లన్నింటను బ్రవేశించును గాక !
నాకు సత్యాశ్రయము లభించునుగాక !
నీవే నా నిరంతరాశ్రయమవు.
నా నిత్యజీవితమున అనుష్ఠింపఁ బడునట్లు నీ దివ్యజ్ఞానమును నాకు దయచేయుము.

స్వామి రామతీర్థ.

విద్యార్థులకు హెచ్చరిక



ప్రియ విద్యార్థులారా !

మీ మీ పాఠశాలలకు మీ యుపాధ్యాయులు విద్యావిషయముల ప్రకటింపజేయు "ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య" అనే మాసపత్రికారత్నమును తెప్పించుచున్నారని నమ్ముచున్నాను. అందు "పదపూరణము" అనే శీర్షికను యేర్పరచి, మీ జ్ఞానాభివృద్ధికై యింతకాలమునకు మీకు సదవకాశము కల్పించి, భాషావిషయకముగ మీకు మేలొనర్ప పూనుకున్న ఆ పత్రికా రాజముపట్ల మీరెంతయో కృతజ్ఞతను చూపాలి.

ఇట్టి అవకాశమును వ్యర్థపుచ్చక, విద్యార్థులైన మీరందరు యేకీభవించి, ఒక రూకను ప్రోగుచేసి, మీ యుపాధ్యాయుల సహాయమున మీ తరగతి పేరను యీ పత్రికారత్నమునకు చందాదారునిగా జేర్పించి, అందు మీ జ్ఞానాభివృద్ధికై నూతనముగా ప్రకటింపఁబడుచున్న "పదపూరణ" సమస్యను జాగరూకతతో మీరందరు పూరించి, క్రమముగా ప్రతి ఒక్కరు ప్రతినెల సంపాదకులు ప్రకటించిన రూల్సు ప్రకారం వాటిని పంపుచు, మీ భాషా జ్ఞానమును వృద్ధిపరచుకొనవలసినదని హెచ్చరించుచున్నాను.

పదపూరణము పంపుటకు మొత్తము ఖర్చు మూడు అణాలుగాని, నాల్గణాలుగాని, యగును. ఒక్కరు భరించుట కష్టమని తోచిన మీలో చిన్నచందా పద్ధతి యేర్పరచి, అధమము నాలుగురూపాయలు ప్రోగుచేసుకొన్నచో పత్రిక చందా ఖర్చుతో సహా ఆ మొత్తము సంవత్సరమునకు సరిపోవును. ఈ స్వల్పఖర్చువల్ల అంతులేని ఫలితమును పొందగలరని, అనుభవపూర్వకముగా మిమ్ములను హెచ్చరించుచున్నాను. నాపై గురుభక్తిజూపి, నా మాటను శిరసావహించెదరని నమ్ముచు, నా ఆశీస్సులు అందించుచున్నాను.

మీ యుపాధ్యాయులు కూడ యీ విషయమున శ్రద్ధవహించి, మీ జ్ఞానాభివృద్ధికి తన్మూలమున పత్రికాభివృద్ధికి పాటుపడెదరని నమ్ముచు వారికి నా కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాను.

మీ శ్రేయోభిలాషి,

Dr. పట్నాయకుని నరసింహులు, టీచరు-మానేజరు, పి. ఆమిటి.

వయోజన విద్యా ప్రచారగీతము

రచన : శ్రీ నాగళ్ల వేంకటరత్నం – ఉదయగిరి.

ఏమోయీ ! యువజనుడ !
ఎందులకోయీ నిరసనము ?
పూనికతో నొక దీక్షబూనితే
పురుషార్థము సమకూడునుగదోయ్ ॥ ఏమో॥
స్వాతంత్ర్యము మన జన్మహక్కని
సంపాదించిరి స్వరాజ్యము మనకోయ్
జాతిజనకులు ప్రపంచవేత్తలు
సతతము దెలిపిన మర్మమదేనోయ్ ॥ ఏమో॥

పూనికతో మన పెద్దలందరను
పాలనమునకై పైకంపితిమోయ్
సర్వహక్కులు స్వహస్తగతమే యని
సర్వవిధముల గుర్తించాలోయ్ ॥ ఏమో॥
ప్రజాక్షేమమే తనదు క్షేమమని
ప్రభుత్వమెప్పుడు పరికించాలోయ్ !
పెద్దలు విద్య నేర్చినగాని
ప్రజలహక్కులు గుర్తెరుంగరోయ్ ॥ఏమో॥

బేసిక్ విద్య—ఉపాధ్యాయుని బాధ్యత

శ్రీ [illegible] కామేశ్వరశాస్త్రి - బేసిక్ టీచర్ - ఖండవల్లి

(సర్వహక్కులు రచయితవి)

పెనుకటి వ్యాసములలో బేసిక్ విద్యలోగల వివిధవిషయములనుగూర్చి విపులముగా చర్చించుకొని యున్నాము. ఇప్పుడు బేసిక్ ఉపాధ్యాయుని కుండవలసిన లక్షణములు, అర్హతలు, బాధ్యతలు, మొదలుగాగల విషయములను గూర్చి మనవి చేయుదును.

బేసిక్ విద్య యనునది విద్యావిధానములో విప్లవం వంటిది. తరతరాలుగా మన మభ్యసించుచున్న బానిస విద్యకు స్వస్తిచెప్పి, దానికి బదులుగా మన దేశీయ సాంప్రదాయముల కనుగుణమైన విద్యను ప్రవేశపెట్టు ప్రయత్నము.

ఈ విషయము చర్చించుటకు ముందు మన దేశీయులు 'పాత'ను వదలి 'క్రొత్త'ను అనుసరించుటను త్వరగా నిశ్చయింపరను విషయము మనస్సునందుంచుకొన వలయును. అదియునుగాక యీ విద్యావిధానముపై విపరీతకముల వ్యక్తులు- నేను పెనుకటివ్యాసములలో తెలిపినట్లు - విషప్రచారము చేయుచున్నారు. దురదృష్టవశాత్తు మనము ప్రతినిధులుగా శాసనసభలకు పంపినవారుకూడా యీ విధానముపై సంకుచిత భావములో దీనిని దుయ్యబట్టియున్నారు. వారికి దీని ప్రాశస్త్యము గ్రహించు అవకాశము లేకపోయియుండవచ్చును. లేక వారు విమర్శ చేయుటే ప్రధానముగా యెంచి యుండవచ్చును.

ఇట్టి స్థితిలో బేసిక్ ఉపాధ్యాయుని పని ఈ విధాన [illegible] పూర్తి కొనసాగవలసియున్నది. [illegible] అతడు కొన్ని అర్హతలు కలిగియుండిననే గాని కృతకృత్యుడు కాలేడు.

[illegible]:

ఇది బేసిక్ వుపాధ్యాయునకు [illegible] ముఖ్యము. తాను చెప్పు విషయముల కనుగుణముగా నడచుకొన వలయును. ఖద్దరుధారణ, నిరాడంబర జీవితము, సత్యము, అహింస మొదలగు నియమముల ననుసరించుట ముఖ్యము. ఎలనన ఉదాహరణకు - ఉపాధ్యాయుడు విద్యార్థులకు "మలమూత్ర విసర్జనలు, ఉమ్మివేయుట, మొదలగుపనులు నియమిత ప్రదేశములలోనే చేయవలయును." అని బోధించి తానే ఏ నడివీధిలోనో మూత్రవిసర్జన చేయుచు; శుద్ధఖద్దరు ధరించిన టోపీదారు వేదికపై [illegible]గురించి లెక్చరిచ్చి, నిత్యజీవితంలో చీకటిబజారుకు అధిపతి యైనచో; వానిమాటలకు ప్రజానీకం యెంతవిలువ యిచ్చునో ఆ వుపాధ్యాయుని మాటకును విద్యార్థులు అంతే విలువనిత్తురు. ఐతే బేసిక్ వుపాధ్యాయుడు విద్యార్థులకేగాక గ్రామస్థులకుకూడా ఆదర్శప్రాయుడై వుండగలగాలి.

సమర్థత:

బేసిక్ వుపాధ్యాయుడు బడిసమయములో బడిలో కూర్చొని, యింటికి వెళ్ళిన తరువాత యితరపనులు చూచుకొని, మామూలు ఉపాధ్యాయునివలె ప్రవర్తింపరాదు. తనజీవితమును పాఠశాలకు అంకితము చేయవలయును.

ఆశయములు, సూత్రములు, యెంతప్రాశస్త్యమైనను వాని అభివృద్ధి అమలుపరచువానిపై ఆధారపడి యుండును. ఈ నవీన విద్యాసౌధము ఉపాధ్యాయుడనెడు పునాదిపై ఆధారపడియున్నది.

ఉపాధ్యాయుడు దీని ప్రాశస్త్యమును చక్కగా గుర్తించి, దీనియందు పవిత్రభావము కలిగియుండుట ముఖ్యము. లేనిచో దీనిని సమర్థించుటకు మారు దానిపై దుష్ప్రచారమునకు గడంగును. ఇట్టివారు మనబేసిక్ ఉపాధ్యాయులలో పెక్కుండ్రు గలరని చెప్పవలసి వచ్చుచున్నందులకు చింతిల్లుచున్నాను.

బేసిక్ వుపాధ్యాయుడు సాధారణ పాఠశాల [illegible]లోవలెగాక, అనేకసమస్యల నెదుర్కొని, పరిష్కరించుకొనవలసి వచ్చును. కావున వివిధ [illegible] సమయానుకూలతను ప్రదర్శింపగలిగియుండవలయును. ఈ విధానము జయప్రదము కావలయునన్న గ్రామసంస్థల సంపూర్ణ సహకారమును వుపాధ్యాయుడు పొందగలుగవలయును. ఈ రోజులలో యెంత సమర్థతలగల వానికి నిది సాధ్యమో యోచింపుడు!

వక్తృత్వము:

ఈ విధానములో తఱచు సభలు, సమావేశములు,

యేర్పాటుచేయుట, వాటిలో పాల్గొని ప్రసంగించుట - మొదలుగాగల కార్యక్రమములను నిర్వర్తింపవలసియుండును. కనుక ఉపాధ్యాయుడు ధారాళముగా స్వచ్ఛమైన భాషలో చక్కనైన పదజాలముతో ఆహ్లాదకరముగ ఉపన్యసింప గలుగవలయును. వ్యాసరచనలో ప్రకాశముండవలయును. ఈ విధానమునకు సంబంధించిన వివిధ భాషలలో గల గ్రంథములలోని విషయసముదాయమును గ్రహించుటకు కృషిచేయవలయును. తనకు తెలియని విషయములను ఇతరులవద్దనుంచి తెలుసుకొనుటకు ప్రయత్నించవలయును. జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, స్వాతంత్ర్య సమర చరిత్ర, మొదలగు విషయములు తెలిసియుండవలయును. సంగీతము, చిత్రకళ, మొదలగు వానిలో ప్రవేశముండుట మంచిది.

ఇది క్రియాత్మక విద్యగనుకను, ప్రతిపని విద్యార్థులకు చేసిచూపవలయును గనుకను, అన్నిపనులలోను ప్రావీణ్యము సంపాదించవలయును. తన కన్నియు తెలియునను భావము తగదు. ఏలయన M. A. డిగ్రీకలిగి, చిరకాలము విద్యాశాఖలో పనిచేసి, ఉపాధ్యాయులకొరకు అనేక బోధనాపద్ధతులను రచించి, నవీనవిద్యలో కూడా కడుజ్ఞానము కలిగి వడకు పరిశ్రమను గూర్చి పుస్తకములు ప్రచురించినట్టియు, ఇప్పుడు విద్యాశాఖలో గొప్ప పదవి నిర్వహించుచున్నట్టియు, ఒకరు తక్లీపై, చేతబట్టి నూలుతీయుచో పోగు పొట్లకాయలావున వచ్చుట నే నెరుగుదును. ఇదంతయు ఎందుకు మనవిచేయుచున్నానంటే మాటలకు, పనులకు, చాలావ్యత్యాసమున్నదని చెప్పుటకే! క్రొత్త ప్రాంతంలోను అనుభవమవసరము. పాఠశాలలో నుంచు రికార్డులు, పాఠ్యక్రమ నాటికలు మొదలగు వాని విషయములో జాగ్రత్త అవసరము. విద్యాశాఖవారిచ్చు Timetables కాక, ఉపాధ్యాయుల సౌకర్యార్థము ప్రచురించవలసినది గాని సంపాదకులు, అవి అచ్చువేయుటకష్టమగునని తెల్పియున్నందున తెలుపలేకపోయితిని.

బేసిక్ పాఠశాలకు సంబంధించిన కొన్ని వివరములిట తెల్పుదును. పాఠశాల మన శీతోష్ణస్థితికి తగినట్లు ఉదయముననే పెట్టవలయును. ఉదయము 2½ గంటలు, మధ్యాహ్నము 2½ గంటలు, పనిచేయవలయును. భాష, గణితము, సాంఘిక విజ్ఞానము, మొదలగు విషయములు కాలనిర్ణయ పట్టికలోని క్రియలద్వారా సమన్వయపరచి చెప్పవలయును. మంత్రులు, నాయకులు, మొదలగువారి సమావేశము కనీసము పక్షమున కొకసారియైన జరుపవలయును. గ్రామసేవ, ప్రభాతభేరీ, విహారములు, పక్షమున కొకసారి జరుపవలయును. సంవత్సరములో కనీసము వివిధమతములకు చెందిన యీ క్రింది పండుగలనైనను పాఠశాలలో జరుపవలయును.

(1) సంవత్సరాది (2) శ్రీరామనవమి (3) కృష్ణాష్టమి (4) వినాయకచవితి (5) విజయదశమి (6) దీపావళి (7) సంక్రాంతి (8) ఆగష్టు 15 (9) అక్టోబరు 2 (10) జనవరి 26 (11) జాతీయవారం (12) హూణ సంవత్సరాది (13) ఈస్టర్ (14) క్రిస్టమస్ (15) రంజాన్ (16) బక్రీద్ (17) మొహరం ఐతే పై పండుగలను నామకార్థము జరుపుటగాక ఆపండుగ ప్రాశస్త్యము దానికిగల మతసంబంధ విషయములు, సాంఘిక, ఆధ్యాత్మిక, ప్రయోజనములు, విపులముగా విద్యార్థులకు తెలియచెప్పవలయును.

ఆ విషయములు బాగుగా తెలిసినవారిని ఆహ్వానించి, ఉపన్యాసము లిప్పించవలయును. గ్రామస్థులను కూడ ఇట్టి సభలకాహ్వానించి, విద్యార్థులచే వినోద ప్రదర్శనములు మొదలగునవి యేర్పాట్లు చేయవచ్చును. ఈ విధముగా గ్రామస్థులను ఆకర్షించి, ఈ విధాన - ఉత్కృష్టతను వారికి నచ్చజెప్పుట మిక్కిలి యావశ్యకము.

నేను పైన మనవిచేసినది ప్రాథమిక పాఠశాలోపాధ్యాయునికి సంబంధించిన విషయములు మాత్రమే. ఉన్నత పాఠశాలలలోను, శిక్షణాలయములలోను, పనిచేయు నుపాధ్యాయులు, విద్యార్థులు అప్పుడు మిక్కిలిగా నుండే తమ దినచర్య యంతయు జరుపుచుండుటచే అనిచెప్పు నాయ ఇంచుమించు ఒక ఆశ్రమవాసుల గలంతటి సమర్థులై యుండవలయుననుట అతిశయోక్తి కాదు. ఇట్టి విశేష ప్రతిభావంతులును, ఆదర్శప్రాయ జీవనులును, అగ్రగణ్యులు నున్నారు, ప్రస్తుతము పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు ప్రభుత్వ బేసిక్ విద్యాశిక్షణాలయ ప్రధానాచార్యవర్యులును, అగు పూజ్యశ్రీ డి. వెంకటస్వామిగారు శ్రేష్ఠులైన దగియున్నారు. బేసిక్ ఉపాధ్యాయ లోకమునకు వీరినిగూర్చి చెప్ప ప్రయత్నించుట దివ్వెతో దివాకరుని చూపుటయే కాగలదు.

ఐతే ఇన్ని అర్హతలు గల్గినవారు ప్రాథమికోపాధ్యాయులలో బహుతక్కువగానుందురు. ఉపాధ్యా

పంతులయ్య

శతక గీతాలు

'చిరంజీవి'

తిండిలేక మిడుల మండెడి కడుపుతో
నుండికూడ నూపి రుంచు దనుక
జదువు సెప్పుకొనుచు సాగింతు జీవమ్ము
ప్రథిత సుగుణధుర్య పంతులయ్య!

వృత్తులందు మేటివృత్తి [illegible] నదఁ
[illegible] జ్ఞానసుమము [illegible]
[illegible] యట్టి లయ్యవారే [illegible]
ప్రథిత సుగుణధుర్య పంతులయ్య!

పైన మోయునట్టి భారమా? పోడ్డది;
యందుకొనెడి ప్రతిఫలమ్ము స్వల్పము;
నైన వెనుకఁ దీయకను సేవఁ జేసెదు
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య.

నీవు చెమటనోడ్చి నిలిపెడి దీపమ్ము
జగతిఁ దమముఁ బాపు సాధనమ్ము
వెలుగు నిచ్చునిన్నుఁ దలపదు లోకమ్ము
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య.

చెమటనోడ్చి జగతి కమలినవిజ్ఞాన
సుమము లిచ్చి వింతసొబగుఁ గూర్చి
యాత్మతుష్టిగను మహాత్ముఁడ! సుజనుఁడ!
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

నీదు శ్రమము నెఱుగనేరని యజ్ఞాను
లయ్యవారి బ్రతుకు హాయి యంచుఁ
బలుకి సాహసించి పరిహాస మొనరింతు
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

నీదు శ్రమను నిలుచు నిచ్చెననెక్కి సౌ
ఖ్యాల నందె; మీదఁ గాలునూని
నిన్నుఁ గాలదన్ని నిరతమ్ము [illegible]
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

[illegible] రీతిగా
జగతి నీవు వింతదివెలోన
వెలిగి [illegible] చున్నారు
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

భక్తి నన్నుఁ గొల్చి వాత్సల్యమున నీవు
నేర్ప విద్య నేర్చి [illegible] నిన్ను
ధిక్కరించునట్టి ధీయుతు లున్నారు
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

నిన్నుఁ జూచి "[illegible] నీవు లేవ్వఁడ వీవు
లేక జగము లేదు లేము మేము"
అంచు వెనుకఁ దిరిగి యపహాస మొనరింత్రు
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

నీదు మేలు మఱచి నిన్నుఁ గించపుఁజూపు
జూచువారి జాలిఁ జూచి యేమి
ఫలము? వారియెడ [illegible]
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

కడుపునిండ మెక్కి కడ నాకుఁ దన్నెడి
వెకిలిబుద్ధి [illegible] గలరు
[illegible]
ప్రథిత సుగుణధుర్య! పంతులయ్య!

---

౧౮౧ న పేజీ తరువాయి

సోదరులను మన్నించుమని కోరుతూ, ఒక ఉదంత మును చేర్చుచున్నాను. ఒక ప్రాథమిక పాఠశాలో పాధ్యాయుడు "[illegible]" అని వ్రాయ దలచి "[illegible] బాండాగారము" అని వ్రాసి యున్నాడు. నిజముగా ఇది సిగ్గుచేటైన విషయము. అందుచే మన [illegible] పర్యటనలో ఒక ప్రాథమికోపాధ్యాయుని స్థితిగతుల జూచి వాపోయినారు.

ఐతే స్వతంత్ర [illegible], ఉద్యోగాలిచ్చే మన ప్రభుత్వ [illegible] యీ [illegible]. [illegible] కలసిన [illegible], [illegible], చర్చించు కున్నాం. [illegible] విలుగా [illegible] ప్రభుత్వ [illegible] కలదు? ఈ విధానములో ప్రభుత్వము వారి బాధ్యత యేమి? అను విషయములు రాబోవు వ్యాసమున మనవి చేయుదును. జై హింద్!

ప్రావిడెంటు ఫండురూల్సు

(1952 అక్టోబరు నెలతరువాయి)

తర్జుమాదారు: కొండ్రెడ్డి సూర్యప్రకాశం

అప్పెన్‌డిక్సు 'సి'. (అనుబంధము 'సి')

ప్రావిడెంటుఫండులో చేర్చుకొనబడిన చందాదార్ల విషయములో జిల్లావిద్యాశాఖాధికారిచే శాంక్షనుచేయబడిన అక్కౌంటు ట్రాన్సుఫరు రిజిష్టరు.

వరుస నెంబరు	చందాదారు పేరు	ఉద్యోగములో చేరి పనిచేయు స్కూలు పేరు	అక్కౌంటు తెరవబడిన తపాలాఫీసు పేరు	ప్యాసుబుక్కులోని అక్కౌంటు నెంబరు	చందా చెల్లించబడి నంతవరకుగల నెలల పేర్లు	ప్యాసుబుక్కులో నున్న బాకీ నిలవ మొత్తము	ఇంకను చెల్లింపబడవలసిన అడ్వాన్సు వేషము	చందాదారు స్కూలువిడిచిన తేదీ	చందాదారు వెళ్ళిచేరిన పాఠశాల పేరు	అక్కౌంటు ట్రాన్సుఫరు చేయబడవలసిన పోసుఆఫీసు పేరు	అక్కౌంటు ట్రాన్సుఫరుకొఱకు పంపినదరఖాస్తు తేదీ	అక్కౌంటు ట్రాన్సుఫరు చేయబడినట్లు జిలావిద్యాశాఖాధికారిచే శాంక్షనుచేయబడిన ఆర్డరు తేదీ స్కూలులో నుంచబడిన రిజిష్టర్లలో మాత్రమే యీ దిగువ రెండుకలములు నింపబడవలెను.	ప్యాసుబుక్కు చందాదారుకు తిరిగి చేరిన తేదీ	పాఠశాలలో పనిచేయుచుండగా చందాదారు ఫండు నిమిత్తం చెల్లించినకాలమునుచూపు సర్టిఫికెటు తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15

ఫుట 2

అప్పెన్‌డిక్సు 'డి' (అనుబంధము డి.)

జిల్లా విద్యాశాఖాధికారిచే శాంక్షనుకాబడిన చందాదారు ప్రావిడెంటుఫండు అక్కవుంట్లు మూసివేసిన రిజిష్టరు.

వరుస నెంబరు	చందాదారు పేరు	పనిచేయుచున్న పాఠశాల పేరు	చందాదారుయొక్క ప్యాసుబుక్కులోని నెంబరు	ఫండునిమిత్తం చందా చెల్లించుటకు ప్రారంభించిన నెలలు	ఎన్ని నెలలకాలము చందా చెల్లింపబడెను?	ప్యాసుబుక్కులో నున్నప్రకారము బాకీ మొత్తము	ఇంకను చెల్లింపబడవలసిన అడ్వాన్సు శేషము	చందాదారు ఫండుచెల్లించుట మానిన తేదీ	అక్కవుంట్లు మూసివేయవలసినదని పంపిన దరఖాస్తు తేదీ	అక్కవుంట్లు మూసివేయుటకు గల కారణము	మేనేజిమెంటుయొక్కయు, ప్రభుత్వము వారియొక్కయు, కంట్రిబ్యూషనుసొమ్ము పుచ్చుకొనుటకు చందాదారు తగియున్నాడా? అను విషయమును తెలియజేయు జిల్లావిద్యాధికారి ఆర్డరు.	సేవింగ్సుబ్యాంకునుండి తీసికొనబడిన మొత్తపుసొమ్ము	చందాదారుకు చెల్లించిన మొత్తము	సంబంధించిన మేనేజిమెంటు, లేక మేనేజిమెంట్లకు, తిరిగి చెల్లించిన మొత్తము	గవర్నమెంటు కంట్రిబ్యూషనుకొఱకు పంపినదరఖాస్తుపైని అక్కౌంటెంటు జనరల్ గారి ఆర్డరు.	చెల్లింపబడుటకు అక్కవుంటెంటు జనరల్ గారిచే ఆమోదింపబడిన మొత్తము స్కూలులోని రిజిష్టర్లలో మాత్రమే యీ దిగువ 18,19, కలములు నింపబడెను.	ట్రెజరీనుండి సొమ్ము తీసుకొనిన తేదీ	చందాదారుసొమ్ము చెల్లింపబడినట్లు అతనిసంతకం తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19

అప్పెన్డిక్సు 'ఇ' (అనుబంధము ఇ)

చందాదారు తరఫున ఫండునుండి అడ్వాన్సులు తీసికొనుటకును, తిరిగి చెల్లించుటకును, జిల్లా విద్యాశాఖాధికారిచే శాంక్షను చేయుబడుటకుగాను నియమింపబడిన రిజిష్టరు.

వరుస నెంబరు	చందాదారుని పేరు	పని చేయుచున్న స్కూలు పేరు	చందాదారు ప్యాసుబుక్కు అక్కౌంటు నెంబరు	చందాదారు ఫండుబాకీ నిల్వ మొత్తము	దరఖాస్తుచేయుబడిన అడ్వాన్సు మొత్తం సొమ్ము ఎంత ?	అడ్వాన్సు సొమ్ము ఎందు నిమిత్తం ?	డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు గారిచే శాంక్షను కాబడిన అడ్వాన్సు మొత్తం	అడ్వాన్సుసొమ్ము ఎన్ని నెల వారీ వాయిదాలలో తిరిగి చెల్లింపబడును ?	అడ్వాన్సుసొమ్ము చందాదారుచే ఏ నెలలో తీసుకొనబడెను ?
1	2	3	4	5	6	7	8	9	10

బదులు తీసుకొన్న సొమ్ము తిరిగి చెల్లింపబడిన వేరువేరు నెలలపేర్లు

నెల 1	నెల 2	నెల 3	నెల 4	నెల 5	నెల 6	నెల 7	నెల 8	నెల 9	నెల 10	నెల 11	నెల 12
(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)

బదులు తీసుకొన్న సొమ్ము తిరిగి చెల్లింపబడిన వేరువేరు నెలలపేర్లు

నెల 13	నెల 14	నెల 15	నెల 16	నెల 17	నెల 18	నెల 19	నెల 20	నెల 21	నెల 22	నెల 23	నెల 24
(23)	(24)	(25)	(26)	(27)	(28)	(29)	(30)	(31)	(32)	(33)	(34)

E. S. L. C ప్రభుత్వ పరీక్ష

శ్రీ యస్. శ్రీనివాసాచారి – టీచరు – తిరుపతి.

ప్రతి సంవత్సరము ప్రాథమికోన్నత పాఠశాలలందు చదువు ఎనిమిదవతరగతి విద్యార్థులకు ఏప్రిలు నెల మొదటివారమున ప్రభుత్వపరీక్ష జరుగును. పరీక్షయందు ఉత్తీర్ణులగువారు (Certificates) పొందుదురు. పరీక్షకు నిర్బంధపాఠములగు (Compulsary Subjects) (1) తెలుగు (2) లెక్కలు (3) గ్రూపు (చరిత్ర, భూగోళము, సివిక్సు) విషయములను, ఐచ్ఛికముగా ఆంగ్లమును, తీసుకొనవలసి యున్నది. నిర్బంధ పాఠములందు మాత్రము ఉత్తీర్ణులగువారు (Technical) మొదలగు కోర్సులకును, కొన్ని ఉద్యోగములకును, అర్హులగుదురు. ఐచ్ఛిక ఆంగ్లపాఠముతో (English Optional) నెగ్గిన వారున్నత పాఠశాలలందు నాల్గవ ఫారమునకు ప్రవేశము పొందుదురు.

ప్రభుత్వమీ విధముగ సౌకర్యముల కలిగించి, బీదవిద్యార్థులకు తోడ్పడుచున్నది. ప్రాథమికోన్నత పాఠశాల పాఠ్యప్రణాళిక (Syllabus) యందు కొన్ని సవరణలుచేసి, వారికి అధిక సౌకర్యములు చేయ ప్రార్థించుచున్నాను.

అందు ముఖ్యముగ (1) ప్రభుత్వ పరీక్షయందు సైన్సుపాఠమును చేర్చుట (Inclusion of Science Subject in E. S. L. C. Publie Examination) (2) గ్రూపు పాఠము స్థానమున సాంఘికశాస్త్రము ప్రవేశపెట్టుట. (Replacement of Social Studies instead of group Subject) (3) హిందీభాషను ఐచ్ఛిక పాఠముగా నేర్పరచుట. (Introduction of Hindi as on Optional Subject in

౧౭౫ వ పేజీ తరువాయి

అప్పెన్ డిక్సు 'యఫ్' (అనుబంధము యఫ్)

టీచర్ల ప్రోవిడెంటు ఫండుమీద ప్రభుత్వము వారిచ్చెడు కంట్రిబ్యూషను సొమ్మును చేయుబిల్లుఫారము'

37 విద్యాశాఖ :

యూనివర్సిటీ : ప్రభుత్వేతర ఆర్ట్సు కాలేజీలకు గ్రాంట్లు.

యూనివర్ సిటీ : వృత్తి సంబంధమగు ప్రభుత్వేతర కాలేజీలకు యివ్వబడు గ్రాంట్లు.

సెకండరీ : ప్రభుత్వేతర సెకండరీ పాఠశాలలకు డైరక్టు గ్రాంట్లు ప్రయమరీ - ప్రభుత్వేతర ప్రాథమిక విద్యాలయములకు డైరక్టు గ్రాంట్లు.

స్పెషల్ : ప్రభుత్వేతర స్పెషల్ బడులకు డైరక్టు గ్రాంట్లు.

టీచర్లకు ఇవ్వబడు ప్రోవిడెంటు ఫండు కంట్రిబ్యూషను

ఫలాని పేరుగల ఉపాధ్యాయునకు చెల్లించునిమిత్తము,

టీచర్ల ప్రోవిడెంటు ఫండుమీద వచ్చెడు ప్రభుత్వ కంట్రిబ్యూషను సొమ్ము మొత్తం..రు లు

అక్షరాలా రూపాయలు నాకు ముట్టినవి.

చెల్లించ బడదగిన వ్యక్తులకు సొమ్ములను ఇచ్చిన తక్షణం, వారివద్దనుండి తీసుకొన్న రసీదులను, మదరాసు అక్కవుంటెంటు జనరల్ గారికి పంపబడగలవని యిందుమూలముగా సర్టిఫైకాబడినది.

పాఠశాల యజమాని, ఒప్పుదల అయిన ఆఫీసరు సంతకం,

లేక కరస్పాండెంటు,

చేవ్రాలు (అనగా జిల్లావిద్యాధికారి లేక అధికారిణి)

(సశేషము - వచ్చే పత్రికలో)

E. S. L. C) మొదలగు సవరణలను ప్రభుత్వము చేసి, వారికి తోడ్పడ ప్రార్థించుచున్నాను.


(1) ఎనిమిదవతరగతి ప్రభుత్వపరీక్షలో నెగ్గినవా రున్నత పాఠశాలలందు నాల్గవఫారములో ప్రవేశించి నపుడు సైన్సు వారికి క్రొత్తదగుటచే వారున్నత పాఠశాలలందు మామూలుగా చదువు విద్యార్థులతో సమానజ్ఞానము నీ విషయమున పొందలేకున్నారు. సైన్సుపాఠము ప్రభుత్వపరీక్షలో చేరనిదగుటచే ప్రాథమికోన్నత పాఠశాలలందు దానికెక్కువ ప్రాధాన్యమివ్వరు. ప్రభుత్వమీలోపమును గుర్తించి సైన్సు పాఠ్యప్రణాళికను తయారుచేసి, 1953 సం॥ నుండి జరుగబోవు పరీక్షకు చేర్చియున్నది. ఇందు వలన ప్రాథమికోన్నత పాఠశాలలందు చదువు విద్యార్థులు ప్రభుత్వమునకు కృతజ్ఞత తెలుపవలసి యున్నది.

(2) ప్రాథమికోన్నత పాఠశాల ప్రణాళిక ప్రకారము వీరు చరిత్ర, భూగోళము, సివిక్సు పాఠ ముల నభ్యసించుటచే వీరాపాఠములందు పరీక్షింప బడుదురు. వీరున్నతపాఠశాలలందు ప్రవేశము పొందినపుడు అచ్చటి సాంఘికశాస్త్రమునందుకొంత వరకు వెనుకబడు చున్నారు. గ్రూపు విషయములు (Subjects) విపులము, దీర్ఘమైన వగుటచే పరీక్షలం దీ విషయమునసే ఎక్కువ శ్రద్ధతో కష్టపడి నేర్చుకొని నప్పటికిని ఎక్కువగా విద్యార్థులు తప్పి పోవుచున్నారు. కనుక ప్రభుత్వము చరిత్ర, భూగోళము, సివిక్సు, సమ్మేళన జ్ఞానమునిచ్చి దైనికోపయో గముల కెక్కువగా అనుకూలించు సాంఘికశాస్త్ర మును ప్రవేశపెట్టిన బాగుండును. అందుచే ప్రభు త్వము తగు పాఠ్యప్రణాళికను తయారుచేసి పరీక్ష పాఠముగా చేయ ప్రార్థించుచున్నాను.

(3) స్వాతంత్ర్యము లభించిన దాదిగా హిందీ భాషకు విలువ ఎక్కువైనది, ప్రభుత్వ మున్నత పాఠశాలలందు హిందీబోధన నేర్పరచి యున్నది. ప్రాథమికోన్నత పాఠశాలలందు విద్యాభ్యాసము చేయువారికి అట్టి అవకాశములేదు. కనుక ప్రాథ మికోన్నత పాఠశాలలలోని 6, 7, 8 తరగతులందు చదువువారికి ఆంగ్లముతోబాటు హిందీభాషను ఐచ్ఛికపాఠముగ చేసిన కొంత జ్ఞానార్జనకు వీలగును. ఉన్నత పాఠశాలలందు చేరినపుడు వారు హిందీ యందు వెనుకబడకుందురు. ప్రభుత్వ మున్నత పాఠ శాలలందు S. S. L. C తరగతిలో చదివి 1953 సం॥లో హాజరగువారికి హిందీభాష పరీక్షపాఠముగా చేసినట్లు ఉత్తర్వులు జారీచేసినదిగా తెలియుచున్నది. అందుచే శ్రీ ప్రభుత్వమును E. S. L. C పరీక్ష యందు హిందీపాఠమును ఐచ్ఛిక విషయముగా చేయకోరుచున్నాను.

E. S. L. C పరీక్షయందు త్తీర్ణులగువా రున్నత పాఠశాలలందు మూడవఫారమునుండి నాల్గవఫార ములో ప్రవేశించు విద్యార్థులకంటె తెలుగు, లెక్క లందు ఎక్కువజ్ఞానము పొందుచున్నారని తప్పక ఫలితముల వలన తెలియుచున్నది. లోపముల సవ రింపబడిన వారెక్కువ లాభమును కొద్ది క్రమతో పొందవీలగును. కనుక ప్రభుత్వమీ విషయమై దీర్ఘ పరిశీలనగావించి, లోపములనుసవరించి, ప్రాథమికో న్నత విద్యార్థులకు సహకరించవలయునని సవినయ ముగ ప్రార్థించుచు, తగు ఉత్తర్వులను త్వరలో జారీచేయుటకు నిరీక్షించు చున్నాను.





౧. సెకండరీగ్రేడు టీచర్ల జీతములలో భేదమేల?

స్కూలుఫైనలు పరీక్షలో ప్యాసు అయిన పిదప, యికముందుకు చదువుటకు డబ్బులేనందువల్లనున్నూ, ఇతర డిపార్టుమెంటులలో ఉద్యోగములు దొరకనందువల్లనున్నూ, చాలమంది విద్యాశాఖలోనికి చేరబడుచున్నారు.

స్కూలుఫైనలు పూర్తిగా ప్యాసు అయిన ఒక వ్యక్తి ఇతర డిపార్టుమెంటులో జీతములు, డి ఎ లు. ట్రావిలింగు భత్యములు, కలిపి దాదాపు రు 100-0-0 లు పొందగలుగుచుండెను. యస్. యస్. యల్.సి. పూర్తిగా అయిన మరొక వ్యక్తి సెకండరీగ్రేడు ట్రయినింగు గూడ 2 ఏండ్లు అదనంగా చదివి, ప్యాసు అయి, ఎయిడెడుస్కూలులో రు 56-0-0 మాత్రమే పొందగలుగుచున్నాడు.

ఎక్కువకాలం చదివినవారికి, ఎక్కువ జ్ఞానం సంపాదించినవారికి, తక్కువ జీతములు — ఇది ధర్మమేనా ?

అదియట్లుండగా, సెకండరీగ్రేడు టి. యస్. యల్. సి. పొందిన ఒక వ్యక్తి ఒక జిల్లాబోర్డు సెకండరీస్కూలులో చేరి రు 67-0-0 లను జీతమును పొందుచుండెను. అట్టి అర్హతగలఒకవ్యక్తి జిల్లాబోర్డు ఎలిమెంటరీస్కూలులో చేరి రు 60-0-0 ల జీతమును సంపాదించుచుండెను. మరియొక సెకండరీగ్రేడు టీచరు ఎయిడెడ్డు పాఠశాలలో చేరి గ 37+19=రు 56 లను మాత్రమే జీతముగా తెచ్చుచుండెను.

ఒకేతరగతి ప్యాసు అయి, ఒకే ట్రయినింగు ప్యాసు అయి, ఒకే కాలము పనిచేయుచున్నపుడు ప్రభుత్వమువారింకను ఇట్టి జీతముల తేడాలు ఏల పొడిగింపుచేయుచున్నారో తెలియకున్నది.

బ్రిటిషుప్రభుత్వము మారి, ప్రజాప్రభుత్వము వచ్చినపుడు "సమాన జీతాలు, సమాన సౌఖ్యాలు, పొందగలుగుతాం" అనే ఆశ, నిరాశయగుచున్నది.

కావున ఉపాధ్యాయ సోదరులెల్లగు సంఘములద్వారా ఐక్యకంఠముతో రిజల్యూషనులద్వారాను, విజ్ఞప్తుల (మెమోరాండములు) ద్వారాను, మనవిచేసుకొనుటకై పోరుపడినగాని ఫలితంగానివ్వంచదు. కాన టీచర్లు సకాలములో సక్రమాందోళన చేయుదురుగాక ! జైహింద్.

కొండ్రెడ్డి సూర్యప్రకాశం,
టీచరు మేనేజరు - కొర్లపాటివారిపాలెం.

౨. మూడురూపాయల సమస్య ఎప్పటికిని తేలదా?

లోకల్ బోర్డుల ఎలిమెంటరీస్కూళ్ళలోని టీచర్లకిచ్చు జీతములైనను అధమపక్షము మాకిప్పించుడని ప్రభుత్వమువారిని ఎయిడెడ్డు టీచర్లు మేనేజర్లకోరగా తేడా రు 5-0-0 లేగదా ? ఎక్స్యేషనల్ ఫండ్సు తగినంతగా లేనందువలన నెల 1కి టీచరు 1కి రు 2-0-0 మేము యిచ్చెదమనియు, మిగిలిన రు 3-0-0 లు మేనేజర్లను అడిగి పుచ్చుకొమనియు, వారివ్వనియెడల మేము నిర్బంధముగాచేసి యిప్పించెదమనియు, ప్రభుత్వములోని (కెనుకటి మంత్రివర్గము) చెప్పెను.

ః ః ః బాలగీతాలు ః ః ః

భక్తిగీత

'చిరంజీవి'

ఈశుని భక్తిని
కొలవండీ!-పర
మేశుని భక్తిని
తలపండీ!
మన భారతభువి
తొలివైభవమును
గని ఈ జగతిని
ఘనయశ మందగ
మన కెల్లరకును
తినగా - తొడుగగ
కొరత కలుగకను
పరిరక్షింపగ-
మనలో మనకే
దల పలుభేదాల్
మాపి మైక్యతను
మను గతి కూర్పగ-
అందర మొకటే
యను సద్భావము
పొందుగ మనహృది
సందీపింపగ-
మన నాయకులకు
మార్గము లడ్డక
ననువగు సాయము
మన మొనరింపగ-
మన యీపతాక
యనయము నంబర
మున నెగురుచు కడు
కను విం దొనరుప-
మన భారతభువి
మార్గ దర్శియై
జగతిని శాంతిని
సంరక్షింపగ-
బాలుల్లారా! బాలికలారా!
మీ మానసముల-నేమరబోవక॥ ఈశుని॥

---

౧౭౮ వ పేజీ తరువాయి

ఆ మంత్రివర్గము మారి, నూతన మంత్రివర్గము నిర్మాణమైనది. అప్పటినుంచి ఎయిడెడ్డు ఉపాధ్యాయులు అధమము ఆ మూడు రూపాయిలైనా ప్రభుత్వము తప్పక శాంక్షనుచేయగలదని యువ్విళ్ళూరుచుండిరి.

కాని విద్యాశాఖ బడ్జెటు టీచర్లు విని, మిగుల విచారించిరి. 1952 సం॥రములో ఆహారపదార్థముల ధరలు విపరీతముగా పెరిగినట్లు ప్రభుత్వమెరింగిన విషయమే.

కాబట్టి చన్నీళ్లకు వేడినీళ్లు సహాయమన్నట్లు అధమము ఆ మూడు రూపాయలైనను ఎయిడెడ్డు టీచర్లకు ప్రభుత్వమువారు త్వరలో శాంక్షనుచేసి యిప్పించెదరుగాక యని ఒజ్జలెల్లరు సంఘములద్వారా సకాలములో సక్రమాందోళనచేసి, సఫలీకృతులగుదురుగాక యని ప్రార్థన.

కొర్లపాటివారిపాలెం,
అంబాజీపేట, 25-10-52.

కొండ్రెడ్డి సూర్యప్రకాశం,
భారతీ ఎయిడెడ్ స్కూలు టీచరు మేనేజరు.



నయీ తాలిమీ సంఘము

మూలం : శ్రీమతి సరళాదేవి

అనుసరణ : శ్రీ శీలా వెంకటప్ప టీచరు; కమలాపురం

[గాంధీజీ ప్రియ శిష్యురాండ్రలో శ్రీమతి సరళాదేవి అగ్రగణ్యురాలు. భారత స్వాతంత్ర్య పోరాటములో పలుమార్లు కృష్ణజన్మస్థానాన్ని అలంకరించిన యోధురాలు. ఉత్తరప్రదేశ్ గాంధి ఆశ్రమంలో నిర్మాణకార్యక్రమంలో అహర్నిశలూ పాల్గొంటూ తనజీవితాన్నంతా మహిళోద్ధరణకు అంకితం చేస్తున్నది. కౌశనీపురంలో అత్యుత్తమమైన ఉన్నతస్థాయిలో పతితజనాన్ని ఆకర్షించి, కస్తూరిబా మహిళామండలి కార్యక్రమ నిర్వహణాన్ని ఆదర్శనీయంగా కొనసాగిస్తున్నది. ఈ గాంధీవాది శ్రీమతి సరళాదేవి. ఈ వ్యాసములో ప్రస్తుత విద్యావిధానంపై గాంధీజీ అభిప్రాయములను విపులంగా వివరించడమే ఈ రచయిత్రి అభిప్రాయం.]

మనదేశములో నేడు యెక్కడచూచినా విద్య ఒక ముఖ్యసమస్యగా పరిణమించి, చర్చనీయాంశముగా నున్నది. ప్రతియేడు పట్టభద్రులను, మెట్రిక్యులేట్లను, అధికంగా తయారుచేస్తూ మన విశ్వవిద్యాలయాలు, ఉన్నత పాఠశాలలు, పురోగమిస్తూవున్నాయ్. ఇంతమంది విద్యావంతులను తయారు చేయుటలో వీరి భవిష్యత్తు యేమిటి ? అన్న ప్రశ్న మరీ తీవ్రచర్చకు కారణమైనది. అధికసంఖ్యాకులైన మన విద్యార్థులు ఉత్తీర్ణులైన వెనువెంటనే, ఉద్యోగాభిలాషతో ఉయ్యాలలూగుతున్నారు. చాలమంది తల్లిదండ్రులు తమ బిడ్డలు చదవడానికల్ల, తమ కుటుంబాలు యెట్టి ఒడుదుడుకులు లేకుండా జీవితనౌకను ఈడ్చుకొంటూ వుండవచ్చునని, ఆశిస్తూవుంటారు. మనదేశం దారిద్ర్యానికి నిలయమైనప్పటికిన్నీ, తల్లిదండ్రులు యెన్నికష్టాలు పడినను, తమ బిడ్డలను శక్తికమించిన వ్యయప్రయాసలతో ఉన్నత విద్యాభ్యాసానికి పంపుతున్నారు.

"విద్య" అనే పదమును నిర్వచించడం చాలా కష్టంగా వుంటుంది. అనుదిన జీవనములో మనకు పనికివచ్చునదే విద్య. బాగా గ్రహించబడి, ఉద్బోధింపబడునదే విద్యయొక్క పరమార్థం. అయితే బ్రిటిషు ప్రభుత్వంహయాములో మెకాలే ప్రభువుచే నేటివిద్య అనుగ్రహించబడి బానిసత్వమును, అజాగ్రత్తను. ప్రసాదించింది. మరియు పూర్తిగా అసంతృప్తిని నిరుద్యోగాన్ని కలిగిస్తున్నది - నేటి పాశ్చాత్య విద్యావిధానం. నాడు ఇది బ్రిటిష్ పరిపాలకులకు తమ అవసరానికి సఫలీకృతమైనదేమోగాని, నేడు మనకు ఈ విధానం చౌర్యానికి, భిక్షాటనకు, అవకాశమిచ్చింది. ఆరోజుల్లో విద్యాసంస్థలు తక్కువకాబట్టి గొప్పవిద్యావంతులైనవారికి యే కష్టములేకుండానే పెద్ద ఉద్యోగాలు, జీతాలు, లభిస్తూ వుండినందువల్ల విద్యావిహీనులైన మన గ్రామీణులు ఉక్కిరిబిక్కిరై నోరు తెరచుకొని చూస్తూవుండినారు ?

మనకు స్వాతంత్ర్యం ప్రాప్తించింది. మరియు ప్రజాస్వామ్య ప్రభుత్వం యేర్పడింది. మనం విద్యావిషయములో ఎన్నో కొత్త తిరుగుబాటు ఆశించినాము. క్రొత్త విద్యాలయాలు, కళాశాలలు, స్థాపించబడినాయి కాని విద్యార్థులసంఖ్య పెరిగినదే తప్ప దీనితోపాటు నిరుద్యోగసమస్య తీవ్రంగా తలెత్తింది. మనదేశానికి యెన్నోమార్పులు అవసరమై యుండినాకూడ, మనజాతిపిత పూజ్య బాపూజీ కలలుగన్న విద్యావిధానం పూర్తిగా అమలుపరచుటలేదు. యే విద్యావిధానం ప్రవేశపెట్టబడినాకూడ మనదేశ నిర్మాణకు, సంస్కృతివికాసానికి, ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధికి, దోహదంకలిగించేదిగా ఉండాలి.

అంతేగాకుండా అద్యతన భావిలో బాధ్యతా యుతంగాను; చాతుర్యముతోను, నెరవేర్చేదిగాను ఉండాలి. మనదేశంలో 100 కి 70 మంది ప్రధాన వృత్తి వ్యవసాయంగనుక అందుకుతగినదిగ యుండవలెను. ఈ విద్య ఆ మూలాగ్రముగాను, ప్రయోగాత్మకంగాను, (Practical) నిర్మాణాత్మకంగాను, (Constructive) కూడ ఉండాలి.

నేటిప్రాథమిక విద్యావిధానంవలన ప్రయోజనమేమి? దీనివలన మనకేమిప్రయోజనం కనబడడం లేదు. ఆఖరుకు లోకజ్ఞానాన్నికూడ కలిగించడం లేదు. ఈ విద్యావిధానం మన బాలబాలికలకు ఉన్నతవిద్యకు దారిచూపడంలేదు, సరిగదా సాంఘికంగాగాని, ఆర్థికంగాగాని, యేమాత్రం ఉపయోగపడడంలేదు. నేటి ప్రారంభవిద్య. విద్యాభిలాషులగు మనపిల్లలు ఈ విద్య నేర్చేదానికన్నా, తిరిగి శిశువిద్యవైపుకే తిరుగగొట్టబడుచున్నారు. దీనిమీద ఖర్చుచేయబడే జాతీయాదాయం వృధా అగుచున్నది.

ఈవిద్యా విధానం మధ్యతరగతిలో యేకొద్ది మందినో చప్రాసిలుగానో, బంట్రోతులుగానో తయారు చేస్తున్నది. దీనిలో తర్ఫీదైనవారు పూర్వవృత్తులలోనే వుండినట్లైన బాగుండేడిదని తలపోస్తున్నారు. ప్రతితల్లితండ్రి తమబిడ్డలను ఉన్నత విద్యవరకు చదివించి, యేదో ఒక వుద్యోగములో వుంచవలెనని కుతూహల పడుచున్నారు. కాని దీని తరువాత ఉత్తీర్ణులయిన వారందరికీ ఉద్యోగం లభించాలంటే, ఉద్యోగాలు తక్కువ కాబట్టి ఇదొక జటిలసమస్యగా పరిణమించింది. చాలమంది విద్యావంతులు నిరుద్యోగులైనందువల్ల ఈవిధానం వలన తీవ్ర అసంతృప్తి ప్రబలింది.

గాంధీజీ నాయకత్వాన మనంఅహింసాస్త్రంతో స్వరాజ్యం సాధించినాము. ఇది దౌర్జన్య రాహిత్య విప్లవం. దీన్నిచాలమంది గ్రహించినట్లు, మన జాతిపిత పూజ్యబాపూజీ కనిపెట్టిన బేసిక్ విద్యావిధానాన్ని అవలంబించకుండా ఇంకా ఈ పాశ్చాత్య విద్యావిధానాన్ని కౌగిలించుకోవటం శోచనీయం. ఈవిధానం మనకు సరిపడదు, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేనందువల్ల ఇంకను చాల మంది విద్యావిహీనులుగానే వున్నారు. పాశ్చాత్య దేశాలు సాంఘిక, ఆర్థిక, రాజకీయాల్లో స్వతస్సిద్ధంగా పురోభివృద్ధిగాంచి యున్నందున, వాటికె ఈ విద్యావిధానం సరిపడిందేమోగాని, దీన్ని మన దేశానికి అనువర్తించుకోవడం అనుచితం. మనవిద్యావిధానం స్వతస్సిద్ధంగాను, పురోభివృద్ధికరం గాను, స్థిరీకరించుకోవడానికిప్రయత్నించడం అత్యవసరం. మనకు ఆనాడు అదనుకు తగిన ప్రయోగాత్మకమైన విద్యావిధానం లేనందువల్ల బ్రిటిష్ విద్యావిధానాన్ని అనుకరించినాము, మనప్రాచీన వృత్తివిద్యా విధానం ఐహిక ఆముష్మికాలకు సంబంధించి, ఆధ్యాత్మికంగా. సర్వోత్కృష్టంగా. వుండినది. కాని దీన్ని ఆంగ్లవిద్యావిధానం నాశనంచేసింది. ఈచదువులోపడి మనం అన్ని ఉత్కృష్టపద్ధతులను విస్మరించి భోగలాలసులమై నిజంగాచూస్తే ఇదిమన కండ్లనుకప్పి మనప్రాచీన ఔన్నత్యాన్ని, ప్రాభవాన్ని, రూపుమాపింది.

కాన మనంతిరిగి పతనమైన మన ప్రాచీనసంస్కృతీ పునరుద్ధరణకు పూనుకొని, మన సత్యనిరతి, ధర్మనిరతి, ఆధ్యాత్మకతత్వం, మున్నగునవి వికసింపచేందుకు పూనుకొంటే, మనం సాంఘికంగా, ఆర్థికంగా, వైజ్ఞానకంగా, కోలుకొనేందుకు వీలుంటుంది, పూజ్యబాపూజీ ఆశయాలను సాఫల్యం చేయుటానికి ఆయన సహచరులకే కష్టమైనా, ఆ సిద్ధాంతాలతోనే 25 సంవత్సరములపైగా మహాశక్తివంతమైన ఒక సామ్రాజ్యంతో పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించారు. ఈ పద్ధతులు మన దేశవ్యవస్థకు కేంద్రమైన పల్లెటూరునుండే గాంధీజీ స్వీకరించినారు.

మనపూజ్యబాపూజీ సాంఘిక, ఆర్థిక, సంస్కృతీ రంగాల్లో మాన క్లిష్టసమస్యలను పరిష్కరించుకొనేందుకు మూలాధారమైన యీ "నయీతాలిమీ సంఘము"ను నెలకొల్పినారు. ఆయన ఆశయ సాఫల్యానికై మహత్తరకృషి కొనసాగిస్తున్నసంస్థయిది. సర్వతోముఖ గ్రామాభ్యుదయ సాధనకై వెలుగొందుతున్నదే యీ నైతాలిమీసంఘం. శాంతి, సత్యాహింసలకు చిహ్నమైన చర్ఖాలో తయారైన ఖద్దరుపోగుతోనే గాంధీజీ స్వాతంత్ర్య సమరమును కొనసాగించి స్వరాజ్యాన్ని సాధించారు. బాపూజీ నిర్మాణ కార్యక్రమాన్ని అనుసరించే ఆధ్యాత్మికంగా, విజ్ఞానవంతంగా ఉండేటట్లు నేటి విద్యాసమస్యను పరిష్కరించుకోవాలి.

(శేషము వచ్చేసంచికలో)

కథాగీతాలు * * 'చిరంజీవి'

నక్క-ద్రాక్షపండ్లు

నక్క యొక్కటి పందిట నందమైన
ద్రాక్షగుత్తులు గని పొందఁదలచి ఎగిరి
ఎగిరి తుది నందుకొన నేర 'కెబ్బె' యివ్వి
పుల్లగా నుండు; వలదని పోయె మరలి

కుక్క-వర్తకుడు

ధనపుసంచిని యేమరి చనెఁదారను
వెనుకకు మరల్ప నడ్డమై శునక మరల;
విసిరి 'పిచ్చిది' యని చంపి వెడలె నతడు
వెనుక పోయినసంచికై వెక్కి యేడ్చె.

కోతులు-మిణుగురు పురుగు

చలిని కాచుకొనంగ కోతులు మిణుగురు;
పురుగుఁ దెచ్చినఁ గని పక్షి యురకనుండ
నేర కది నిప్పుకా దని నిజము తెలుప
నుడుకుకొని యవ్వి దానిని మడియఁజేసె.

హంస-గుడ్లగూబ

గుడ్లగూబతో స్నేహంబు గూర్చుకొన్న
హంస యొకనాడు దాని గృహంబు జేర;
నద్ది కూయంగ నరపున కడలుకున్న
పథికు బాణాన చచ్చెను పాపమంచ.

కొంగ-ఎండ్రికాయ

దొంగజపముగ మైత్రిని దొరుకఁజేసి
మంచిమాటలఁ జేపల మడుగుఁ బాపి
యొక్కటొకటియు తినుకొంగ యుక్తి నెండ్రి
యెరిగి యద్దాని గొంతును కొరికిచంపె.

శ్రీకృష్ణుఁడు

దేవకికిఁ బుట్టి నందుని దేవి పెంప
పెరిగి గొల్లలయిండ్లను వెన్న మెక్కి
కంసు వధియించి దుష్టుల కసిమసంగి
శిష్టులను గాచె కృష్ణుడె శ్రీధవుండు.

అమలాపుర బోధనాభ్యసన పాఠశాల సహోపాధ్యాయులు

శ్రీ డి. వి. జగన్నాధరాజు బి. ఏ., బి. ఇ. డి., గారు

అనకాపల్లి ఏ. ఓ. గా బదిలీ అయిన సందర్భములో వారికిసమర్పించిన

పంచరత్నములు

[రచయిత : "కవికుమార్" లక్ష్మీపతిగారు]

(1) న్యాయవిధాన జీవనమునన్ క్రమధర్మము లెల్ల జేయుచున్
ప్రాయమునందు పిన్నవయి భవ్యమతిన్ ఘనకీర్తిశాలివై
చేయుపరోపకారములు చెల్లు నుదారత చాటుగా నుపా
ధ్యాయవరేణ్య ! వందనశతంబులు గైకొను మాదరంబునన్,

(2) సేవాధర్మము బోధనాక్రమము వాసిన్ మించ నీవీటిలో
మా విద్యార్థిసమూహ పాలనమునన్ మాన్యప్రకారంబుగా
మీ విధ్యుక్తము దీర్చి యేగెదరు సంప్రేమానుబంధంబు సం
భావింపన్ పరమాద్భుతం బగును మా భాగ్యంబుకా కన్యమే ?

(3) ఘనతర ధర్మచింతన మకల్మషమానస మందు జేయుచున్
జనసుత సత్ప్రవర్తనము సాగ చరించుచు నిన్నినాళ్ళుగా
ననితర లభ్యగౌరవము నందినమీ రిటు మమ్ము వీడుచున్
జనుట విషాదహేతు వగు సంగతి కాలము మీరవచ్చునే?

(4) ప్రేమన్ జూచిరి స్నేహభావమున సద్విద్యావిధానాల మా
క్షేమంబే మదినెంచినా రెప్డు డికన్ శ్రీ శ్రీ జగన్నాథరా
జా! మ మ్మెచ్చటనున్న మీ హృదయ భాస్వద్భావనా చిత్రసీ
మా మధ్యమ్మున నిల్పుకో మ్మనుచు సంప్రార్థింతు మధ్యాపకా!

(5) ప్రతిభాశాలివి ధర్మమూర్తి వుచితవ్యాపారనిర్వాహణన్
శ్రిత సంరక్షణసేయు త్యాగివయి కూర్మిన్ మమ్ము పాలించి స
న్నుతులన్ గాంచితి వున్నతోన్నతపదంబుల్ చెందిరాజిల్లు, జీ
విత మార్గోచిత శాస్త్రబోధక గురూ! వీడ్కోలు గైకొమ్మిదే!

ఇట్లు,
గవర్నమెంటు ట్రయినింగుస్కూలు హయ్యరుగ్రేడు
జూనియరు A సెక్షను, నెం. 8.
అల్లంరాజు బంగారం.

అమలాపురము,
14-10-52.

వింత పదములు

బాల బాలికలారా! ఈ క్రింది కొన్ని వింతపదములున్నవి, ఇవి పొడుపు కథలుగాను ఉపయోగపడును, వీని సమాధానాలు చాల గమ్మత్తుగా ఉంటవి. మీరందరూ వీటిని చక్కగా నేర్చుకోండి.

పదము	జవాబు	పదము	జవాబు
పిడిగాని పిడి	దోపిడి	లయము గాని లయము	ఆలయము
ముదము గాని ముదము	ఆముదము	ముఖము గాని ముఖము	సముఖము
జనము గాని జనము	భోజనము	శకము గాని శకము	మశకము
కలము గాని కలము	సకలము	ఖరము గాని ఖరము	శిఖరము
మలము గాని మలము	కమలము	వరము గాని వరము	స్థావరము
చరము గాని చరము	గోచరము	రణము గాని రణము	కరణము

—కూర్పరి: శ్రీ యం. తాతయ్య, టీచరు, గర్భాం.

వివేకప్రశ్నలు

అక్షరంబు లైదు-'వ్యాఘ్రంబు' పేరగు;
ఆదిరెండు గూర్ప-నగును 'తార'
ఒకటి రెండు విడువ-నొప్పు దేహమునకు;
అట్టిపదము దెల్పు-డార్యులార!

—శ్రీ భోగాపురపు సింహాచలం,
టీచరు-కొట్టిశ.

అక్షరములు నాల్గు-అగునొక్క 'వాద్యంబు'
ఆది వర్ణముడుప-నగును 'ధూళి'
మొదటి రెండువర్ణములు ఒక్క-స్రమాట్టు
తల్లికొప్పు; ఆపదంబు చెపుడు.

—శ్రీ కూచిభొట్ల పరశురామశాస్త్రి,
హెడ్మాష్టరు-పోలుకొండ.

పదపూరణము

[విద్యార్థులకు మాత్రమే చందాదారులు కానివారు విధిగా రెండుఅణాల తపాలా బిళ్ళలు పంపవలెను. లేకున్న వారిపేర్లు ప్రకటింపబడవు.]

పదము	అర్థము	పదము	అర్థము
వ —— —— ము	ముఖము	వ —— —— ము	వ్యాపారము
వ —— —— ము	తామర	వ —— —— ము	గుండ్రము
వ —— —— ము	కాంతి	వ —— —— ము	పుట్ట
వ —— —— ము	పంది	వ —— —— ము	ఒక ఋతువు

కూర్పరి: శ్రీయం వేంకటారావు పట్నాయక్. వేణమ్మపేట.

అక్టోబరునెల చిత్రప్రశ్నలు

(1952 సం॥ అక్టోబరు సంచికలో ప్రకటింపఁబడిన)

వివేకప్రశ్నలు

అను చిత్రప్రశ్నలకు సమాధానములు

౧. నేరేడు.   ౨. సంతానము.

*   *   *

చందా నెం.	రెండుప్రశ్నలకు సరియైన జవాబులు పంపినవారు
184	కూచిభొట్ల పరశురామశాస్త్రిగారు - హెడ్మాష్టరు - పోలుకొండ
659	కె. యల్. నారాయణప్పగారు - టీచరు - న్యామద్దల
304	కొశిన ఆదినారాయణరావుగారు - గరులియా - పశ్చిమబెంగాల్

342 యం. వెంకట్రావు పట్నాయక్ గారు - సెకండరీగ్రేడు టీచరు - వేణమ్మపేట
కౌసులనాటి హనుమచ్ఛాస్త్రిగారు - టీచరు - గంగవరం
695 కలిదిండి సత్యనారాయణరాజుగారు - టీచరు - మొయిద
